61

# సాతానును బంధించుట

## (20:1-3)

ప్రకటన 20వ అధ్యాయాన్ని గూర్చి G. B. Caird యిలా రాశాడు, "అనుభవ పూర్వకం కాని భావాలు మరియు మతావేశపరమైన పరదైసు గల లేఖన భాగానికి వచ్చాం."[1] "మతి చెడినవారి ఆటస్థలమని" John Risse దీన్ని పిలిచాడు.[2] ఈ "ఆటస్థలానికి" ప్రధానమైన ముఖ రూపం ఈ అధ్యాయంలో ప్రస్తావించబడిన "వెయ్యి సంవత్సరాలు." Frank Pack యిలా అన్నాడు: "ఈ కొద్ది వచనాలు బైబిలు అంతటిలో బహు ప్రాముఖ్యమైన భాగమని, లేఖనాలన్నిటిని వ్యాఖ్యానించడానికి తాళపుచెవిగా ఉపయోగించబడ్డాయి."[3]

ప్రకటన 20 ముఖ్యమయ్యింది, కాని వెయ్యి సంవత్సరాలు సింబల్ ఉపయోగింపబడి నందున కాదు సుమీ. "వెయ్యేండ్లు" మీద పెట్టబడిన దృష్టి బైబిలు దానిమీద పెట్టిన ఎంఫసిస్‌ను బహుగా మించినదైయుంది. Douglas Ezell ప్రకారం, దైవప్రేరేపితమైన చిత్రాన్ని అనేకులు అందుకోలేకుండ దురభిమానం ఒక్క కుంచి తుదుపుతో కొట్టివేసింది. అది "కుక్క తోక ఉపయోగించడంలాంటి కేసని" అతడన్నాడు.[4]

ప్రకటన 20 చుట్టు ఆవరించియున్న వివాదాన్ని బట్టి, నేను కోరుకునే దానికంటె ఎక్కువ స్థలాన్ని "వెయ్యేండ్ల ప్రశ్నకు" నేను అర్పించవలసివస్తుంది. విజయోత్సవంతో కూడిన ఈ అధ్యాయపు సందేశాన్ని యిది మరుగు చేయదని నా నిరీక్షణ. "మొదటి శతాబ్దపు కండ్లజోడు గుండా చూస్తే, అర్థం చేసికొనడానికి సులభంగా ఉండే అధ్యాయాల్లో యిది ఒకటి" అని W. B. West Jr. అన్నాడు.[5] సంగతిని అతడు మితిమించి చెప్పియుండవచ్చు, కాని మన స్టడీస్ ఉపయోగిస్తున్న సూత్రాలను నీవు పాటించినంత కాలం, కొందరు ప్రదర్శింప బూనినంత కష్టమయ్యిందేమీ కాదు.

ఈ పాఠంలో, ఆ సూత్రాల్లో కొన్నింటిని నేను మొదట గుర్తు చేయగోరతాను. తరువాత, సాతానును బంధించేదాని విషయం 1నుండి 3 వచనాలతో పెనుగులాడతాం.

### పూర్వ గాథ

**భాష యింకను సింబాలిక్కే**

మొదట, సింబల్స్ ద్వారా సందేశాన్ని తెలియజేసే అపొకలిప్టిక్ పుస్తకాన్ని మనం చదువుతున్నట్టు జ్ఞాపకముంచుకోవాలి.[6] Jim McGuiggan సూచించినట్టు, "మనం పటములవైపు చూస్తున్నామనియు" – ప్రతిసారి మనం పటంవైపు చూచినప్పుడెల్లా "ఇది

ఒక పటం, అయితే దీనిచే ఉపదేశింపబడే సత్యమేమి?"[7] అని మనం అడగాలి. ఈ విషయంలో, 20వ అధ్యాయం ప్రకటనలోని ఏ అధ్యాయానికి వ్యత్యాసమయ్యింది కాదు.

### కాలక్రమం యింకను ముఖ్యం కాదు

తరువాత, ప్రకటన కాల క్రమాన్ని ఖండితంగా కాపాడడానికి ఏ ప్రయత్నమూ చేయదని గుర్తుంచుకోవాలి. ఆదినుండి అంతంవరకు[8] సంభవాలను కాలక్రమానుసారంగా ఈ గ్రంథం ప్రదర్శించింది కాదు. ఉదాహరణకు, 12వ అధ్యాయం కాలక్రమానుసారంగా ప్రభువైన యేసు జననం వద్దకు వెనుకకు బాగా వెళ్లాలి. అయినా, ప్రకటన సగంలో అది వచ్చింది.[9] వాస్తవంగా, అదే ప్రాథమిక కాల వ్యవధి ఈ గ్రంథంలో మరల మరల కొంచెం వ్యత్యాసమైన దృక్పథంనుండి చూపించబడింది. ముందుగా యిచ్చిన అవుట్‌లైన్ను ఒక్కసారి చెక్ చేయి,[10] 17నుండి 19 అధ్యాయాలవరకు ఒక భాగంగా పేర్కొనబడింది ("సంఘము యొక్క శత్రువులలో ఎక్కువ భాగం నశింపజేయబడగా") 20నుండి 22వరకు క్రొత్త భాగంగా రూపొందుతుంది ("ఘటసర్పం నాశనం చేయబడడంతో క్రొత్త ఆకాశము క్రొత్త భూమి దాన్ని వెంబడిస్తుంది"). వేరు విధంగా చెప్పాలంటే (కాలక్రమానుసారంగా) 20వ అధ్యాయం మనం తిరిగి ఆరంభిస్తాం.

ఇది ఎందుకు ప్రాముఖ్యమయ్యింది? కొన్ని (తప్పుడు) స్థితులు ఏమని ఊహించాయంటే, 19వ అధ్యాయాన్ని 20వ అధ్యాయం కాలక్రమానుసారంగా వెంబడిస్తాయని – 20వ అధ్యాయంలోని ప్రథమ సూత్రాలు కాలక్రమానుసారంగా ఉన్నాయని! ఉదాహరణకు, 19వ అధ్యాయపు అంతం రెండవ రాకడను చిత్రిస్తుందని, దాని వెనుక వచ్చే 20వ అధ్యాయంలో కాలక్రమానుసారంగా సాతాను బంధింపబడతాడని ఊహిస్తారు. అప్పుడు, దానివెంట వెయ్యేండ్ల పరిపాలన వస్తుందని వారంటారు. ఆ తరువాత "కొంచెము కాలము" (20:3; KJV), తీర్పు జరుగుతుందని వారంటారు. ఏదియెలాగున్నా, కాలక్రమానుసారమైన పద్ధతిని లేఖన భాగం అంగీకరించదు.[11]

20వ అధ్యాయం, 19వ అధ్యాయాన్ని కాలక్రమానుసారంగా వెంబడిస్తుందా లేదా అని ఆలోచించడానికి యిక్కడ ఒక పాయింటు (గమనించాలి). 19వ అధ్యాయంలో, "... *అందరి యొక్క మాంసమును తినుటకై*" ఆకాశ పక్షులన్నియు ఆహ్వానించబడ్డాయి (19:18), వచ్చి అవి తిన్నాయి (19:21). ఇప్పుడు, "మనుష్యులందరు" నాశనమైపోతే, 19వ అధ్యాయం తరువాత 20వ అధ్యాయం కాలక్రమానుసారంగా వెంబడించితే, తాను బంధింపబడే సమయానికి సాతాను మోసగించుతుండిన "జనములు" (the nations) ఎవరు (20:3)?[12]

### ఎంఫసిస్ యింకను శత్రువుల మీద విజయమే

లేఖనం అత్యున్నత స్థాయికి నిర్మాణాన్ని కొంచుపోతుంది. గొఱ్ఱెపిల్ల యొక్క శత్రువులు ఈ క్రమంలో పరిచయం చేయబడ్డారు: ఘటసర్పము, రెండు మృగాలు, మహా బబులోను. తలక్రిందుల క్రమంలో, వారు తమ నాశనాన్ని ఎదుర్కొన్నారు: 17, 18 అధ్యాయాలలో మహా బబులోను, 19వ అధ్యాయంలో రెండు మృగాలు గతించిపోయాయి. ఘటసర్పం

పతనమయ్యే సమయమిది. వాడు కూలిపోవడం అవసరం. తక్కిన శత్రువులకు వెనుకనున్న శక్తి యితడే. తాను కూడా బంధింపబడేవరకు శాశ్వతంగా విలువైనది ఏదీ సాధించినట్టు కాదు. శిక్షను తప్పించుకొనడానికి అనుమతించినట్టయితే, దేవుని ప్రజలను హింసించడానికి వాడు నూతన సాధనాలను కనుగొంటాడు.

"ఈ అధ్యాయంలోని మొదటి పది వచనాలకు ప్రధాన చర్చనీయాంశం సాతానును కూలద్రోయడమే గాని వెయ్యేండ్ల పరిపాలన కాదని" Ray Summers నొక్కి చెప్పాడు.[13] "వెయ్యేండ్ల" సింబాలిజం దీనికి ముఖ్యము కానిది.

20వ అధ్యాయం ఎంత ప్రాముఖ్యమైనదో చెప్పడానికి నాకు మాటలుంటే బాగుండు ననుకుంటాను – వెయ్యి సంవత్సరాలు అది ప్రస్తావించినందుకు కాదు, కాని సాతాను పతనానికి అది సంబంధించింది గనుక: హవ్వను మోసగించి లోకం శపింపబడేలా చేసిన సాతాను (ఆదికాండము 3; 2 కొరింథీయులకు 3:11); లోకంలోనికి పాపము, బాధ అంతటికి కారకుడైన సాతాను; తరము వెంబడి తరము, శతాబ్దము తరువాత శతాబ్దములోని జనుల జీవితాలకు చీడగా, తెగులుగానున్న సాతాను; మన సొంత జీవితాలలోనికి అవమానాన్ని హృదయ వేదనను తెచ్చిన సాతాను. ఈ భయంకరుడు, భీతినిగొల్పెడి, ద్వేషబుద్ధిగల, క్రోధముతోనిండిన ఈ జీవి ఒక రోజున ప్రభువును వెంబడించేవారి సముఖమునుండి బహిష్కరింపబడతాడు! వెళ్లిపోతాడు! శాశ్వతంగా వెళ్లిపోతాడు! ఎంతటి ఆశ్చర్యకరమైన వార్త! "వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు; వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు" (20:10).

**మొత్తంపైన తలంపు యింకను బహు ప్రాముఖ్యమైయుంది**

ఈ అధ్యాయంలో కష్టమైన భాగాలున్నాయని అంగీకరింపకపోతే నేను న్యాయ బుద్ధిగలవాడనై ఉండను. అందులో ఒకటి, "సాతాను విడిచిపెట్టబడడం. ఆ వెయ్యి సంవత్సరాలు గడిచిన తరువాత" (20:7; 3వ వచనం చూడు). ఈ అధ్యాయం విషయంలో ఒకడు ఏ స్థితిని తీసికొన్నా, కష్టాలున్నాయి. ఇది ప్రతి అధ్యాయం విషయం సత్యం కాదు? మరోసారి, నేను యిది గుర్తు చేస్తున్నాను. ప్రకటనలో ఏ భాగము యొక్క వర్తమానమైనా, తేటకాని వివరాలలో ఉండదు, మనస్సులో అది వదిలే మొత్తం ఆలోచన మీద ఉంటుంది.

20వ అధ్యాయం చదివి దాన్ని గూర్చి ఆలోచించు. అక్కడ నీవు కనుగొనే సందేశమేమి? తప్పక, అది యిదే: గొఱ్ఱెపిల్లను వెంబడించినవారు జయిస్తారు, సాతాను అనుచరులు ఓడిపోతారు! ఒక క్షణంసేపు, సంకెళ్లు, సింహాసనాలు, కాల పరిణామాలు అనేవాటిని మరచిపో. ఈ ఆలోచనను నీ మనస్సులో బిగించుకో: *గొఱ్ఱెపిల్లను వెంబడించినవారు జయిస్తారు, సాతానును వెంబడించినవారు ఓడిపోతారు!* 20వ అధ్యాయంనుండి నీవు నేర్చుకోవాలని దేవుడు కోరుకుంటున్న సందేశమది. మొదటి శతాబ్దంలో అది ప్రాముఖ్యమైన సందేశం. నేడు అది అంతే ప్రాముఖ్యమయ్యింది!

## బంధించుట (20:1-3)

ఈ ఆలోచనలు మనస్సులో ఉంచుకొని, 20:1-3ను చూద్దాం. ఈ వచనాలలోని మన పఠనం అనేక సూత్రాలను వివరిస్తుంది.

20వ అధ్యాయం యిలా ప్రారంభమౌతుంది, "మరియు పెద్ద సంకెళ్లను[14] చేత పట్టుకొని అగాధము యొక్క తాళపుచెవిగల యొక దేవదూత[15] పరలోకమునుండి దిగి వచ్చుట చూచితిని"[16] (1 వ.). ఈ ప్రస్తుత యుగమందు[17] సింబాలిక్ నివాస స్థలాన్ని అగాధమన్నట్టు గుర్తుంచుకో. అగాధము నరకం కాదు. ఈ అధ్యాయంలో 10వ వచనంవరకు సాతాను నిత్య అగ్నిగుండములో పడవేయబడడు.

ఈ అగాధాన్ని గూర్చి మొదటిగా మనం 9వ అధ్యాయంలో చదువుతాం. ఆకాశము నుండి భూమి మీద రాలిన యొక నక్షత్రానికి "అగాధము యొక్క తాళపుచెవి" యివ్వబడింది (9:1). ఈ "నక్షత్రము" (దూత కావచ్చు) బాధించునట్టుగా మిడతలను పాతాళంలోనుండి విడిపించాడు. 20వ అధ్యాయంలోని దూత 9వ అధ్యాయపు "నక్షత్రమే" కాకపోవచ్చు. తానెవరైనాసరే, అతడు దేవుని వర్తమానికుడు, దేవుని పనిని జరిగించడానికి సామర్థ్యం గలవాడు. అతని పని అపవాదిని అణచడం.

గౌరవపదమైన అపజయాలుంటాయి, అవమానకరమైన అపజయాలూ ఉంటాయి. ఈ దర్శనంలో అపవాది కేవలం అవమానపరచబడలేదు, వాడు ధర్మ సంకట స్థితియందు ఉంచబడ్డాడు, తన ధైర్య సాహస కృత్యాలన్నిటితో (ఆకాశ నక్షత్రాలను పడవేయడం వగైరా [12:4 ]), పేరు చెప్పబడని ఒక్క దూతయే వానిని లోబరచుకున్నాడు!

### సింబాలిక్ తాళపుచెవి, సంకెళ్లు

దూత చేత "అగాధము యొక్క తాళపుచెవి" ఉంది. దానిపై అతనికి అధికారమియ్య బడినట్టు అది సూచిస్తుంది: తెరచుటకైనా మూయుటకైనా అధికారం[18] దానికి తోడు, సాతానును బంధించడానికి గొప్ప సంకెళ్లు కూడ అతని వశమున ఉన్నాయి. ఖైదీలను బంధించడానికి రోమీయులు ఉపయోగించెడు సంకెళ్లవంటిది. (అపొస్తలుల కార్యములు 12:7; 28:20ల్లో అదే పదం వాడబడింది.)

"తాళపుచెవి అక్షరార్థమైనదేనా? సంకెళ్లు అక్షరార్థమైనవేనా?" అని ఆగి అడుగుదాం. West ఈ ప్రశ్నలను అడిగాడు: "అవి అక్షరార్థమైనవైతే, అవి ఎలాటి తాళము సంకెళ్లు అయ్యుంటాయి? అవి యినుపవా? అవి వెండివా? అవి బంగారువా? అవి కొయ్యవా? లేక ఏ రకం?"[19] మొదటి మూడు వచనాలకు సంబంధించి ప్రశ్నలను విస్తరింపజేయవచ్చు: అగాధము అంటే, భూమిలో బాగా లోతైన రంధ్రమా? ఘటసర్పము రక్త మాంసాలు గల జీవియా? మరోసారి, మనం అపొకలిప్టిక్ భాష, సింబల్స్‌తో డీల్ చేస్తున్నట్టు గుర్తు చేయబడ్డాం.

అక్షరార్థవాదులు (అందులో ప్రత్యేకంగా, వెయ్యేండ్ల పరిపాలనావాదులు) ప్రకటనలో "ఆత్మసంబంధమైనట్టు" పదాలను వాడేవారిని తిరస్కారంతో చూస్తారు. వారు కేవలం వారు మాత్రమే "లేఖనాలను అక్షరార్థంగా" తీసికొంటారని వారు సగర్వంతో ప్రకటిస్తారు. వాస్తవమైన సంగతి ఏమంటే, వారి వింతైన దృక్పథానికి ప్రకటనలో ఏదైనా సరిపోకుంటే,

దేనినైనా "ఆత్మసంబంధంగా" చూపించ వెనుకాడరు. ఈ తాళము గోద్రేజ్ లాక్‌కు చేయబడలేదని,[20] సంకెళ్లు యినుముతో చేయబడలేదని, అగాధమంటే అడుగులేని గొయ్యి కాదని వారు సత్వరంగా అంగీకరిస్తారు.

తిరిగి కథ దగ్గరకు వద్దాం: "అతడు ఆదిసర్పమును, అనగా అపవాదియు సాతానును అను ఆ ఘటసర్పమును పట్టుకొని" (2ఎ వ.). వ్యతిరేకిని గుర్తించడంలో మనమేమీ తొందరపడలేదు. ఇదే పద ప్రయోగాలు 12:9లో కూడ వాడబడ్డాయి. "మిఖాయేలుచేత పరలోక సంబంధమైన పోరాటంలో ఓడింపబడిన ఘటసర్పము (12:7, 8), వరదచేత మెస్సీయకు సంబంధించిన సమాజాన్ని ఊడ్చివేసింది (12:15). తన సమయం కొంచెమేనని అపవాదికి తెలుసు (12:12)."[21]

### సింబాలిక్ వెయ్యి సంవత్సరాలు

దూత సాతానును పట్టుకున్న మీదట, "వెయ్యి సంవత్సరాలు వానిని బంధించి ..." (2బి వ.) ప్రఖ్యాతిగాంచిన "వెయ్యి సంవత్సరాలు" మొదటిసారిగా యిక్కడ ప్రస్తావించ బడ్డాయి. తరువాత రెండు పాఠాలలో విస్తరించి ఈ పదాన్ని చర్చిస్తాను. కాని యిక్కడ నన్ను ఒక ప్రాముఖ్యమైన ప్రశ్నను అడుగనిమ్ము. ఇది అక్షరార్థమైన వెయ్యి సంవత్సరాలా? తాళపుచెవి, సంకెళ్లు, అగాధము, ఘటసర్పము సింబాలిక్ అయినప్పుడు, యిది వెయ్యి సంవత్సరాల అక్షరార్థమైన కాల పరిమాణమని ఏ ఆధారం మీద కొందరు నిర్బంధ పరచుతున్నారు? ప్రకటన గుండా మనం వచ్చేటప్పుడు, వందలకొలది సింబాలిక్ అంకెలను ఎదుర్కొన్నాం. ఏడు పరిశుద్ధాత్మలు లేవని, 1:4లోని "ఏడు" అనేది సింబాలిక్ నంబరని గట్టిగా తేల్చుకున్నాం. పరలోకానికి వెళ్లేవారు అక్షరార్థంగా 144,000 మంది కాదని, (7, 14 అధ్యాయాలలో వాడబడిన సంఖ్య) రక్షింపబడినవారికందరికి సింబాలిక్‌గా ఉందని ప్రస్తావించుకున్నాం. ఈ సంఖ్యలు సింబాలిక్‌గా ఉపయోగించినప్పుడు, 20వ అధ్యాయంలో ఉన్న "వెయ్యి" మాత్రం అక్షరార్థమని ఎందుకు అనుకోవాలి?[22] Thomas Torrance యిలా రాశాడు,

> ఏడు తలలు పది కొమ్ములు గల క్రూరమృగాన్ని అక్షరార్థంగా తీసికోనప్పుడు, వెయ్యి సంవత్సరాలను అక్షరార్థంగా తీసికొనే హక్కు లేదని తేటగా తెలిసిపోతుంది. అపొకలిప్టిక్ సెట్టింగ్‌లోనుండి వెయ్యి సంవత్సరాలను తొలగించి సాధారణమైన చరిత్ర సమతలముపై ఉంచడం లోకము యొక్క అంతమును గూర్చి లోక సంబంధమైన గణితముతో నిర్ణయింపబడిన పద్ధతిలో లెక్కించడం పూర్తిగా అసమంజసం.[23]

"వెయ్యి" అనే సంఖ్య సింబాలిక్ అయినప్పుడు (వేరు విధంగా నమ్మడానికి ఏ హేతువును లేదు), అది దేన్ని సింబలైజ్ చేస్తుంది? ప్రకటన పరిచయ భాగంలో, "పది" అనేది సంపూర్ణతను సూచించే సంఖ్యగా చూచాం – ఒక వ్యక్తికి పది వ్రేళ్లు ఉంటాయనే వాస్తవంనుండి యిది వచ్చియుండవచ్చు. పదికి హెచ్చవేతచేత (ఒక వంద లేక ఒక వెయ్యి) తీవ్రత చేయబడిన భావన.[24] "ఒక వెయ్యి" అని నేడు మనం చెప్పాలంటే (పది సార్లకు పది సార్లు) అంటే, "సంపూర్ణత యొక్క సంపూర్ణత."[25] "వెయ్యి సంవత్సరాలు" సాతాను బంధింపబడడమంటే, వాడు *సంపూర్ణంగా* బంధింపబడినవాడని చెప్పబడుతుంది.

### సింబాలిక్‌గా బంధించడం

చివరి ప్రతిపాదననుండి మనం ఏ విధమైన తీర్మానానికి రాకముందు, "బంధించడమనేది" దేన్ని సింబలైజ్ చేస్తుందో ఆలోచించాలి. ఇది యింతకు ముందే జరిగిందో లేక క్రీస్తు వచ్చినప్పుడు జరుగుతుందో కూడ ఆలోచించాలి. సాతాను బంధింపబడినట్టు మనం చదివే ఒకే చోటు మత్తయి 12 (దీనికి క్రాస్ రెఫరెన్సు మార్కు 3, లూకా 11). ఆ సందర్భంలో, దయ్యపు శక్తివలన యేసు దయ్యాలను వెళ్లగొట్టుతున్నట్టు ఆయన మీద నేరం మోపబడింది. అప్పుడు ఆయన యిలా అడిగారు: "ఒకడు మొదట బలవంతుని బంధింపనియెడల యేలాగు ఆ బలవంతుని యింటిలో చొచ్చి అతని సామగ్రి దోచుకొనగలడు? అట్లు బంధించినయెడల వాని యిల్లు దోచుకొనును" (మత్తయి 12:29). యేసు యొక్క ఉదాహరణలో, ఆయన "బలవంతునికిని" సాతానుకును; "అతని సామాగ్రి దోచుకొనడానికిని," దయ్యములను వెళ్లగొట్టడానికిని మధ్య సమాంతరాలను ఆయన లాగుతున్నారు. ఈ లేఖన భాగమునుండి మనం ఏ తీర్మానానికి వస్తున్నామంటే, ఆయన బలవంతుని (అంటే సాతానును) "బంధించారు" గనుకనే యేసు దయ్యాలను వెళ్లగొట్ట గలుగుతున్నారు.

సాతానును "బంధించడం" అనేది యేసు యొక్క మరణంతో ఆరంభమై, ఆయన మరణము, సమాధి, పునరుత్థానాలు అనేవాటితో శిఖరాగ్రాన్ని చేరుకుంది. "సమస్త వాగ్దానాలకు తల్లియైన" దానిలో (ఆదికాండము 3:15), స్త్రీ సంతానము (యేసు) సర్పము (అపవాది) యొక్క తలను చితుక ద్రొక్కుతారు. సిలువలో మరణించి, మృతులలోనుండి లేపబడినప్పుడు, అపవాది యొక్క అధికారానికిని, వాని శక్తికిని ఆయన "చావు దెబ్బ" కొట్టినట్టు అనేకమంది పండితులు అంగీకరిస్తారు. మత్తయి 12, ప్లస్ యింకా ఆలాటి లేఖన భాగాలనుండి ఈ వాగ్దానం నెరవేర్చబడినట్టు విదితమైయుంది:

యేసు తన 70 మంది శిష్యులను పంపిన తరువాత, వారు సంతోషముతో తిరిగి వచ్చి, "–ప్రభువా, దయ్యములు కూడ నీ నామమువలన మాకు లోబడుచున్నవని చెప్పగా" (లూకా 10:17), ఆయన – "సాతాను మెరుపువలె ఆకాశమునుండి పడుట చూచితిని" అని చెప్పారు (18 వ.). గత పాఠంలో వివరించినట్టు, ఈ "పతనం" సాతాను యొక్క ఆదిని సూచించదు, కాని మానవులపై తనకు ఉన్న పట్టు తగ్గిపోతుంది. యేసు శిష్యులు దయ్యములను వెళ్లగొట్టే సామర్థ్యమందు ప్రదర్శింపబడింది.[26]

యోహాను 12లో, "తాను ఏ విధముగా మరణము పొందవలసియుండెనో" సూచించుచు ఆయన ఈ మాట చెప్పెను (32, 33 వచనాలు), ఆ సందర్భంలోనే, "... ఇప్పుడు ఈ లోకాధికారి బయటకు త్రోసివేయబడును" అని చెప్పారు (31 వ.). యోహాను 16లో "ఈ లోకాధికారి తీర్పు పొందియున్నాడు" అనియు ఆయన అన్నారు (11 వ.).

పౌలు ప్రభువైన యేసు మరణాన్ని గూర్చి వ్రాస్తూ, మరణమందు "ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసినట్లు" గుర్తించాడు (కొలస్సయులకు 2:14, 15). యోహాను యిలా అన్నాడు: "అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను" (1 యోహాను 3:8). హెబ్రీయుల పత్రిక రచయిత – "మరణము యొక్క బలముగలవానిని అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును ..." అంటూ వివరించాడు (హెబ్రీయులకు 2:14).

చివరిగా, ప్రకటన 12లో మనకొక లేఖన భాగముంది. అపవాది "పడద్రోయబడి యున్నాడనే" విషయం తెలుపబడింది, మరియు "గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టి" విజయం పొందడం జరిగినట్టు గుర్తింపబడింది (10, 11 వచనాలు).[27] సాతానుపై ఈ విజయం క్రీస్తువారి రెండవ రాకడకు కాక, మొదటి రాకతోనే ముడివేయబడింది: ఈ అధ్యాయం ప్రభువైన యేసు మరణంతో ఆరంభమై (1, 5 వచనాలు), ఆయన మరణము పునరుత్థానము, ఆరోహణము అనేవాటితో శిఖరాగ్రాన్ని చేరుకుంది (5, 11 వచనాలు).

సాతాను "వెయ్యి సంవత్సరాలు బంధింపబడడమంటే" అర్థం ఏమైయున్నా, క్రీస్తు యొక్క నరావతారంతో అది సంబంధం కలిగియుంది. ఆయన తిరిగి వచ్చిన తరువాత ఊహింపబడిన ఏదో యొక శకమునకు సంబంధించింది కాదు.

ఏదియెలాగున్నా, అపవాది బంధింపబడడమంటే అర్థం ఏమిటో మనం స్థాపించలేదు. "బంధింపబడడం" అనే మాటకు "పనికి రాకుండ చేయు" అని అనేకులు ఊహించు తున్నందున, యిప్పుడు సాతాను బంధింపబడడమనే భావనను హేళన చేస్తారు. లోకంలో[28] కొనసాగించే అపవాది కార్యకలాపాలను బైబిల్లోనుండి చూపుతూ, లోకంలో[29] యింతటి సంకటాలు జరుగుతూ ఉండగా, సాతాను బంధింపబడ్డాడని ఎలా చెప్పగలవు? అని వారు అడుగుతారు. "నేడు సాతాను బంధింపబడియుంటే, వాడు మహా పొడవైన సంకెళ్లతో ఉండాలి" అని ఒక రచయిత పరిహసించాడు!

"బంధింపబడుట" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి "పనికి రాకుండ చేయు" లేక "పని చేయలేనట్టు చేయడమని" అర్థం కాదు. పౌలు బంధించడానికి సంబంధించి అదే పదం ఉపయోగింపబడింది (అపొస్తలుల కార్యములు 28:20), అయినా అతడు చురుకైన జీవితాన్ని కొనసాగించాడు.[30] అదే పదం రోమా 7:2లో అలంకార భావంతో ఉపయోగించ బడింది. "భర్త బ్రదికి యున్నంతవరకే ధర్మశాస్త్రమువలన అతనికి బద్ధురాలు." "బద్ధురాలైన" (బంధింపబడిన) స్త్రీ అన్ని విషయాల్లో ఆమె హద్దుల్లో పెట్టబడలేదు, ఒకే నిర్దిష్టమైన మార్గంలో బద్ధురాలు: తన భర్త బ్రదికియుండగా వేరొక పురుషుని చేరకుండునట్టు బంధింపబడింది (రోమా 7:3).

సాతాను "బంధింపబడడాన్ని" నిర్వచించి మన లేఖన భాగం హద్దులో ఉంచుతుంది. "ఇక జనములను మోసపరచకుండునట్లు"[31] వాడు బంధింపబడతాడని 3వ వచనం అంటుంది. వాడు విడిచిపెట్టబడిన తరువాత "జనములను మోసపరచగలడని" 8వ వచనం అంటుంది. అప్పుడు, సాతాను ప్రతి విషయంలో బంధింపబడలేదని తేలుతుంది. జనములను మోసగించు విషయంలోనే వాడు బంధింపబడ్డాడు.

గతంలో గుర్తించిన లేఖన భాగాలతో దీన్ని మనం సమపరచగలమేమో చూద్దాం[32] – వీటితో క్రీస్తునందు దేవుని నిత్య సంకల్పం గూర్చి మాట్లాడే యితర సంగతులున్నాయి:

సాతానును బట్టి పాపము, మరణము లోకములోనికి వచ్చాయి. వీటి ద్వారా అపవాది మానవాళి మీద గొంతు పిసికే పట్టును మెయిన్‌టెయిన్ చేశాడు. "స్త్రీ సంతానం" వచ్చి సాతాను అధికారం (శక్తి) మీద అణచివేసే దెబ్బను కొడతాడని దేవుడు వాగ్దానం చేశాడు. అంతేగాక, ఆ "సంతానం" మానవాళిని ఆశీర్వదించునని కూడ ఆయన వాగ్దానం చేశాడు (ఆదికాండము 22:18) – అంటే, అపవాదిచే పీడింపబడినవారికందరికి.

ఈ వాగ్దానాలను ఫలభరితం చేయించడానికి, దేవుడు ఒక జనమును, ఇశ్రాయేలు జనాంగమును (యూదులను) ప్రత్యేకపరచుకున్నాడు. పాత నిబంధన కాలంలో మిగిలిన లోకాన్ని ప్రభావితం చేయడానికి చెదురుమదురు సమూహాలతో తన మార్గాలను కొనసాగించాడు.

చివరిగా, యేసు లోకానికి అరుదెంచారు. అపవాది క్రియలను లయపరచాలనే కృత నిశ్చయంతో ఆయన లోకానికి అరుదెంచారు. దీనిని ఎరిగిన అపవాది, ప్రభువైన యేసు యొక్క (ఎజెండా) కార్యక్రమానికి అంతరాయం కలిగించడం మరియు/లేదా ఆయననే నాశనం చేయడం వాని గురిగా పెట్టుకున్నాడు. వాడు అలా ప్రయత్నించి నప్పుడెల్లా, అపజయాన్ని ఓటమిని ఎదుర్కొంటున్నాడు: వాడు నేరుగానే యేసును పాపము చేయ కృషి చేసినప్పుడు కూడ (మత్తయి 4) అదే చేదు అనుభవం. యేసుచే పాపం చేయించ పరోక్షంగా ప్రయత్నం చేసినప్పుడు కూడ వానికి ఓటమే ఎదురయ్యింది (మత్తయి 16:23). తన దయ్యపు సహాయకులను తరిమి కొట్టకుండ వాడు ప్రభువైన యేసును గాని ఆయన శిష్యులనుగాని అడ్డుకోలేకపోయాడు. పారిపోకుండ అణగద్రొక్కుకుందా మంటే, అది చేయిజారిపోతుంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో యేసును రోమా సిలువకు మేకులతో కొట్టించే యూదా మత నాయకుల తీవ్ర ప్రయత్నంలో అపవాది యూదాను వాడుకున్నాడు.

అపవాది (సర్వజ్ఞుడు కాడు గనుక) ఏమి చేస్తున్నాడో తాను గుర్తించని విషయ మేమంటే, యేసు మరణం, దానివెంట వచ్చే ఆయన పునరుత్థానము తన ఓటమికి ప్రాథమిక కారణార్థములనియే.[33] యేసు మరణము పాపపు శక్తిని లయపరచింది; ఆయన పునరుత్థానము మరణ బలమును లయపరచింది. " 'ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ?' మరణపు ముల్లు పాపము; పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే. అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక" (1 కొరింథీయులకు 15:55–57)!

ప్రభువైన యేసు బలి యొక్క లాభాలు యూదులకు పరిమితి చేయబడ్డవి కావు, అవి మానవాళియంతటికి. ఆయన ద్వారా, విధేయుడైన ప్రతి విశ్వాసి సాతాను బంధకాలను విసిరివేయగలడు. ప్రతి జనములోనికి రక్షించే ఈ సందేశాన్ని తీసికొని పొమ్మని యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించారు (మత్తయి 28:18–20). మొదటిసారిగా పేతురు సువార్తను ప్రకటించినప్పుడు, రక్షణ కేవలం యూదులకే కాదు, అది "దూరస్థులందరికి" కూడ అని తెలియజేశాడు (అపొస్తలుల కార్యములు 2:39).

తొలి క్రైస్తవులను హింసించడంవలన సువార్త ప్రకటనను అడ్డుకొనడానికి అపవాది ప్రయత్నించాడు, అయితే వాని ప్రయత్నాలు వెనుకకు కాల్చులు కాల్చాయి. సువార్త యెరూషలేముకే పరిమితియై ఉండకుండ, హింస సువార్తను విస్తరింపజేసింది (అపొస్తలుల కార్యములు 8:1–4). అపవాది యొక్క ప్రధాన పరికరమైన తార్సువాడైన సౌలును సహితం ప్రభువు తన పరిచారకునిగా మార్చుకున్నాడు. (యూదేతరులు) అన్యజనుల యొద్దకు (పౌలు అనబడిన) సౌలును యేసు పంపారు:

> ... నిన్ను పరిచారకునిగాను సాక్షినిగాను నియమించుటకై కనబడియున్నాను. ... వారు చీకటిలోనుండి వెలుగులోనికిని సాతాను అధికారములోనుండి దేవుని వైపుకును తిరిగి, నాయందలి విశ్వాసముచేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను (అపొస్తలుల కార్యములు 26:16-18).

సువార్త ఎక్కడికి వెళ్లినా, అంగీకరించిన హృదయాల్లోనుండి అంధకారము పారద్రోలబడి, వెలుగు నిలిచింది (కొలస్సయులకు 1:13; 1 థెస్సలొనీకయులకు 5:4; 1 పేతురు 2:9). వందలు – వేలు సహితం – "గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టి" సాతానుపై విజయము సాధించారు (ప్రకటన 12:11). మొదటి శతాబ్దం అంతం కాకముందే, "ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి" సువార్త ప్రకటింపబడింది (కొలస్సయులకు 1:23). తానెన్నడు కోలుకోలేని దెబ్బను అపవాది పొందాడు. గాయపరచబడిన, ఓడింపబడిన శత్రువుతో మనం పోరాడతున్నట్లు 12వ అధ్యాయం చెప్తుతుంది.[34] 20వ అధ్యాయం ప్రాథమికంగా అదే సత్యాన్ని తెలుపుతుంది, అది వేరే విధమైన అలంకారాన్ని (చిత్రాన్ని) వినియోగిస్తుంది: ఇప్పుడు మనం *బంధింపబడిన* శత్రువుతో పోరాడుతున్నాం.

అంటే అపవాది యిక మీదట చురుకుగా ఉండదని దాని అర్థమా? తప్పకుండ కాదు. సంఘమును, క్రైస్తవులను నాశనం చేయడానికి అపవాది ప్రయత్నించడం లేదని దాని భావమా?[35] లేదు. Owen Crouch దీన్ని యిలా అన్నాడు: ఇప్పుడు సాతాను "పరిమితి చేయబడ్డాడు, మూసివేయబడలేదు."[36]

సాతాను "బంధింపబడడమంటే" వాని బలము అధికారము తగ్గించబడింది. ప్రభువు సాతానును అనేక మార్గాలలో పరిమితి చేశారు: వాడు వాక్యాన్ని నాశనం చేయలేడు (మత్తయి 24:35; 1 పేతురు 1:25). వాడు సంఘాన్ని నాశనం చేయలేడు (మత్తయి 16:18). క్రైస్తవులను హింసించడంలో పరిమితి చేయబడ్డాడు. మనుష్యులను తన చిత్తానికి విరుద్ధంగా ప్రవేశించి వశపరచుకోలేడు, అపొస్తలుల కాలంలో చేసినట్టు. వారు సహించగలదానికంటె క్రైస్తవులను ఎక్కువగా శోధించలేడు (1 కొరింథీయులకు 10:13; 2 పేతురు 2:9). నమ్మకస్థులు అపవాదిని ఎదిరించితే, వాడు వారియొద్దనుండి పారిపోతాడు (యాకోబు 4:7; ఎఫెసీయులకు 6:16 చూడు). గత పాఠంలో, సిలువ విజయాన్ని బట్టి సాతాను మన సహోదరుల మీద నేరం మోపే హక్కును కోల్పోయాడు (ప్రకటన 12:12).[37] మన ప్రస్తుతపు లేఖన భాగంలో, నశించినవారిని మోసగించే విషయంలో అపవాది పరిమితి చేయబడ్డాడు. సువార్త ప్రకాశము చీకటిని వెలిగిస్తుంది, అపవాది తంత్రాలను బయలుపరుస్తుంది (2 కొరింథీయులకు 2:11).[38]

గత దినాలలో, తరచుగా ఉపయోగించే ఉదాహరణ సాతానును బంధించడం అడవి మృగాన్ని సంకెళ్లతో బంధించడానికి పోల్చబడింది. ఆ మృగం యొక్క అందుబాటులోనికి మనం రానంతవరకు, ఆ మృగం అరుచుకొంటూ, గీరుకొంటూ ఉండవలసిందేగాని అది మనకు హాని చేయదు అని సువార్తికులు తరచుగా అంటూ ఉంటారు. అయినా, మనం వాని ప్రాంతంలోనికి వెళ్లామంటే, సంకెళ్లు ఉన్నా లేకపోయినా,

ముక్కలుగా మనలను తుంచివేయగలడు. ఈ ఉదాహరణ ఎంత తరచుగా ఉపయోగిస్తారంటే, అది బహు సర్వసాధారణంగా కన్పిస్తుంది. సాధారణమో కాదో గాని దానికి యింకా విలువ ఉంది. "నీతి మార్గములలో" (కీర్తన 23:3), మంచి గొఱ్ఱెల కాపరిని ప్రభువు మందలోని సభ్యులముగా వెంబడించినంత కాలము, మన జీవితాల మీద అపవాదికి అంత ప్రభావముండదు.[39] "దేవుని మూలముగా పుట్టినవానికి" సంబంధించి, "దుష్టుడు వానిని ముట్టడు" అని యోహాను తెలిపాడు (1 యోహాను 5:18). అయినప్పటికిని, మనం మందలోనుండి తొలిగిపోతే, "గర్జించు సింహము" మనలను ముక్కలు ముక్కలుగా చీల్చివేయగలడు (1 పేతురు 5:8).

మరోసారి, మన లేఖన భాగానికి తిరిగి వద్దాం: ఆ దూత ఘటసర్పాన్ని బంధించిన తరువాత "అగాధములో పడవేసి ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు ఇక జనములను మోసపరచకుండునట్లు అగాధమును మూసి దానికి ముద్రవేసెను"[40] (ప్రకటన 20:3ఎ). మూసివేయబడి ముద్రింపబడిన అగాధాన్ని తరువాత అది సాతాను "చెరలో" ఉన్నట్టు ప్రస్తావించబడింది (20:7). బంధించడం, పడవేయడం, ముద్రించడం – అనేది అపవాది చర్యలు నిజంగా తగ్గింపబడ్డాయని, వానిపై విధింపబడిన దైవికమైన కట్టుబాట్లు తెంచుకునే అవకాశమే వానికి లేదు అని చెప్పడానికి యివ్వబడిన వివరాలు. (పేజీ 101 చూడు.)

### "కొంచెము కాలము" అనే సింబాలిజం

మన లేఖన భాగం బహుగా కలవరపెట్టు మాటలతో ముగిస్తుంది: "ఆ వెయ్యేండ్లు గడచువరకు ... అటుపిమ్మట వాడు కొంచెము కాలము విడిచిపెట్టబడవలెను" (3బి వ.). "వలెను" అనేది గ్రీకుల "నైతిక అవసరత." "కొంచెము కాలము" అపవాది విడిచిపెట్ట బడవలెను అనేదాని భావమేమైయున్నా, అది దేవుని ఏర్పాటులోను, సంకల్పంలోను భాగమైయుంది. "కొంచెము కాలము" అనే ప్రయోగము అనేది "వెయ్యి సంవత్సరాలకు" తారతమ్యంగా ఉద్దేశింపబడియుండవచ్చు: సాతాను "బంధింపబడిన" దానితో పోల్చితే వానిని "విడిచి పెట్టడం" బహు అల్ప కాలమే.

సాతాను విడిపింపబడడం వాని నిత్య గమ్యం యొక్క వివరాలు 20:7–10లో యివ్వబడ్డాయి. ఈ లేఖన భాగాన్ని తరువాత పాఠంలో చదువుదాం.

## ముగింపు

ప్రస్తుతానికి, నేడు సాతాను బంధింపబడ్డాడనే భావన మీద దృష్టి నిలుపగోరుతున్నా. వాడు సిలువచే ఓడించబడ్డాడు. మనలను ఏది విడుదల చేసిందో, అదే అపవాదిని బంధించింది![41] ఇది మనకు ఆనందం కలుగజేయాలి.

పైగా, మన వ్యక్తిగతమైన చర్యలకు బాధ్యత వహించేలా అది మనలను చేయాలి. "అపవాది వాటిని చేయించినట్టు" వారు తమ పాపములకు సాకులు వెదకుతూ ఉంటారు. అపవాది భయపెట్టవచ్చు, అపవాది శోధించవచ్చు, వేదించవచ్చు కూడా – అయితే ఎవనిచేతను వాడు ఏమియు చేయించలేడు వాడు బంధించబడ్డాడు. గనుక మనలో ప్రతి ఒక్కరం మన చర్యలకు బాధ్యులమైయున్నాం. "గనుక మనలో ప్రతివాడును తన్ను

గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమా 14:12). నీవు నశించిపోతే నిన్ను నీవే నిందించుకొనవలెను గాని వేరెవ్వరిని నిందించకూడదు.[42]

సూచనలు

[1]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 249. [2]John Risse, "The Meaning of the Millennium," Sermon preached at the Southern Hills church of Christ, Abilene, Texas, 30 June 1991). "Kook" అంటే అతియైనవాడు, నీ శ్రోతలకు తెలిసిన వ్యక్తిని ప్రవేశపెట్టు. [3]Frank Pack, *Revelation*, Part 2, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 45. [4]Douglas Ezell, *Revelations on Revelation: New Sounds From Old Symbols* (Waco, Tex.: Word Books, 1977), 88-89. [5]W. B. West Jr., *Revelation Through First-Century Glasses*, ed. Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 133. [6]"ప్రకటనను గూర్చి తెలిసికొనవలసిన ఏడు వాస్తవాలు" ప్రకటన, 1 ఏడవ పేజీనుండి పాఠాన్ని చూడు. [7]Jim McGuiggan, *The Book of Revelation*, Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 287నుండి సేకరింపబడింది. [8]ప్రకటన పుస్తకం 1లో కన్పించే "మనం జయించాం, దేవునికి స్తోత్రం!" అనే పాఠం చూడు. [9]"నీ శత్రువుని ఎరుగు" అని ప్రకటన పుస్తకం 3లోని పాఠాన్ని చూడు. [10]ప్రకటన పుస్తకం 1లో కన్పించే "మనం జయించాం, దేవునికి స్తోత్రం!" అనే పాఠం చూడు.

[11]ప్రభువైన యేసు యొక్క భూ పరిచర్య కాలంలో సాతాను బంధించబడడంతో అధ్యాయం ఆరంభం కానున్నట్టు చూస్తాం. 19వ అధ్యాయం అంతము "యుద్ధంతోనే" ఆ అధ్యాయం అంతమైనట్టు గమనించాం. [12]వెయ్యేండ్ల పరిపాలనావాదులు దీన్ని సమస్యగా చూస్తారు. లేఖనాల్లో సూచించనప్పటికీ, 19వ అధ్యాయంలో రోమా సామ్రాజ్య "అంచులలోని" నశింపజేయనివారిని గూర్చి మాట్లాడుతారు. [13]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 202. [14]ఆది భాషలో "on his hand" అని ఉంది. సంకెళ్లు అతని చాపబడిన చేతుల మీద వ్రేలాడుతూ ఉండవచ్చు. [15]ఈ దూత క్రీస్తు అని కొందరు నమ్ముతారు, లేఖనంలో అలాగని గుప్తం చేయబడలేదు. తన ఆజ్ఞను నెరవేర్చడానికి ప్రభువు వాడుకున్న పరలోకపు వార్తమానికుల్లో అతడు ఒకడు. [16]"మరియు నేను చూడగా" (చూచితిని) అనే మాటలు ప్రకటన అంతటిలో అక్షరార్థమైన విధానంగా ఉపయోగింపబడ్డాయి. క్రొత్త ఆలోచనను పరిచయం చేయడానికి (20:1, 4 [రెండు సార్లు], 11, 12; 21:1, 2 చూడు). [17]"పాపము యొక్క స్వనాశన స్వభావం" ప్రకటన, పుస్తకం 3లో కన్పించే అగాధము మీద నోట్సు చూడు. [18]"ప్రభువు ఎరుగును" ప్రకటన, పుస్తకం 1లో ప్రభువైన యేసు "మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు" గలవారు (1:18) మీద నోట్సు చూడు. [19]West, 133. [20]గోద్రేజ్ అని వాడం.

[21]Robert Mounce, *The Book of Revelation*, The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 352. [22]"వెయ్యి" అనే పదం లేఖనాల్లో అలంకారంగా ఉపయోగింపబడింది. ఉదాహరణకు, కీర్తన 50:10 చూడు. "నేను నీకు వెయ్యి సార్లు చెప్పాను" అంటూ మనం నేడును దాన్ని అలంకారంగానే వాడతాం. [23]Thomas F. Torrance, *The Apocalypse Today* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 133. [24]ప్రకటన, పుస్తకం 1లో కన్పించే "ఇక్కడ ఘటసర్పాలుంటాయి!" అనే పాఠంలో "పది" మీద చర్చను చూడు. [25]పాత నిబంధనతో పరిచయమున్నవారు గుడారములో ఉన్న అతి పరిశుద్ధ స్థలమును గూర్చి ఉపదేశింపబడి యుండవచ్చు. పది మూరలు × పది మూరలు × పది మూరలు పరిపూర్ణ ఘనపరిమాణం. (దేవాలయములో ఉన్న అతిపరిశుద్ధ స్థలములో యిరువది మూరలు × యిరువది మూరలు × యిరువది మూరలు [1 రాజులు 6:20]. సాధారణంగా, కొలతలు గుడారంలో ఉన్నవాటికి దేవాలయంలో రెండంతలు ఉంటాయట.) [26]"ఇటీవల ఏ ఘటసర్పాలనైనా వధించానా?" ప్రకటన 3వ పుస్తకంలో 12:9–12పై నోట్సును చూడు. [27]Ibid. [28]అపొస్తలుల కార్యములు 5:3; 2 కొరింథీయులకు 2:11; 11:14; ఎఫెసీయులకు 2:2; 6:11; 1 థెస్సలొనీకయులకు 2:18; 2 తిమోతి 2:26; 1 పేతురు 5:8; ప్రకటన 2:13; 3:9. [29]నమ్మ వీలుకానంతగా ఒక రచయిత యిలా అన్నాడు, "ఇప్పుడు సాతాను బంధింపబడి క్రీస్తు ఏలుబడి చేస్తున్నాడా?"

ఇప్పుడు సాతాను బంధింపబడియున్నాడనడానికి ఏ ఆక్షేపణలో క్రీస్తు నేడు ఏలుతున్నాడనడానికిని అదే ఆక్షేపణలు. ప్రకటన, పుస్తకం 3లో "కడవరి బూర" అనే పాఠంలో క్రీస్తు యిప్పుడు ఏలుతున్నాడనే చర్చను చూడు. [30]అపొస్తలుల కార్యములు 27, 28లను చదువు. వాటితో పౌలు తన చివరి చెరసాల కాలంలో వ్రాసిన పత్రికలు: ఎఫెసీయులకు, ఫిలిప్పీయులకు, కొలస్సయులకు, ఫిలేమోను పత్రికలు చదువు.

[31]Homer Hailey సాతానును బంధించడం "దండన విధించెడిది కాదు" "ఆటంక పరచెడిది" అని అన్నాడు (Homer Hailey, *Revelation: An Introduction and Commentary* [Grand Rapids, Mich.: Baker Book House, 1979], 391). [32]సాతానును బంధించడం మీద నేను యిచ్చిన లేఖన భాగాలను వెనుకకు తిరిగి చూడు. … నీవు ఈ పాఠాన్ని ప్రసంగంగా వాడితే, నీ శ్రోతలకు ఈ ఉపకారం లేకపోవచ్చు గనుక నీవు ఆ లేఖనాలను వారికి యివ్వు. [33]"ఇటీవల ఏ ఘటసర్పాలనైనా వధించావా?" అని ప్రకటన 3లో కన్పించే 12:11 మీద కామెంట్స్ చూడు. [34]"ఇటీవల ఏ ఘటసర్పాలనైనా వధించావా?" మరియు "యుద్ధం కొనసాగుతునే ఉంది!" అని ప్రకటన పుస్తకం 3లో పాఠాలను చూడు. [35]తాను బంధింపబడిన తరువాత సహితం సాతాను క్రైస్తవులను చంపుతునే ఉన్నాడు. [36]Owen L. Crouch, *Expository Preaching and Teaching: Revelation* (Joplin, Mo.: College Press Publishing Co., 1985), 348. [37]"ఇటీవల ఏ ఘటసర్పాలనైనా వధించావా?" ప్రకటన పుస్తకం 3లో కన్పించే సాతాను నేరం మోపువాడు అనేదానిపై నోట్సు చూడు. [38]అపవాది ఏ విధంగా పరిమితి చేయబడ్డాడో ఆ యితర మార్గాలను నీవు ఆలోచించవచ్చు. సాతాను ప్రభావం ద్వారా శిరచ్ఛేదనం చేయబడినవారు క్రీస్తుతో కూడ ఏలుబడి చేసున్నట్టు వెనువెంట సందర్భం తెలుపుతుంది. ఈ విధంగా అపవాది క్రైస్తవులకు ఏమి చేయగలడో వాటి విషయంలో అతడు హద్దుల్లో ఉంచబడ్డాడు: వాడు వారిని చంపగలడు, కాని వారిని లయపరచలేడు. వారి ప్రాణాలు తీయగలడు కాని, వారి విజయాన్ని రద్దు చేయలేడు. [39]భౌతికంగా వాడు మనలను చంపగలడు కాని, ప్రభువుకు మనం సన్నిహితంగా ఉన్నంత కాలం మనలను ఆత్మసంబంధంగా లయపరచలేడు. [40]క్రీస్తు సమాధి ఎలా ముద్రించబడిందో, దర్శనంలో అగాధము అలాగే ముద్రించబడింది (మత్తయి 27:66). ముద్ర ఎవరిని ప్రవేశింపనియ్యదు లేక ముద్రించబడిన స్థలం గుర్తించబడకుండ చేస్తుంది.

[41]Eldred Echols, *Haven't You Heard? There's a WAR Going On!: Unlocking the Code to Revelation* (Fort Worth, Tex.: Sweet Publishing, 1995), 44నుండి సేకరింపబడింది. [42]నీవు దీన్ని ప్రసంగంగా ఉపయోగించితే శ్రోతలు ప్రభువుకు ఎలా లోబడాలో చెప్పు – అలా చేయమని వారిని అర్థించు. "నా ప్రజలారా, మీరు దానిలోనుండి వెలుపలికి రండి" అని ఈ పుస్తకంలో ముందుగా కన్పించే ముగింపు మాటలను చూడు. [43]"నీ శత్రువుని ఎరుగు" అని 12:9 మీద పాఠం నోట్సు ప్రకటన పుస్తకం 3లోని నోట్సు చూడు. [44]యిర్మీయా 51:37, 58; KJVచూడు.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రకటన 20ని గూర్చి అసాధారణమైన భావాలను లేక ఈ అధ్యాయంలో ప్రస్తావించబడిన వెయ్యి సంవత్సరాలను గూర్చి నీవెప్పుడైనా విన్నావా?
2. అపొకలిప్టిక్ సాహిత్యాన్ని రివ్యూ చేసి, సింబల్స్ ద్వారా అది దాని సందేశాన్ని ఎలా తెలుపుతుంది. ఇది 20వ అధ్యాయంలో ఎట్టి సంబంధం కలిగియుంది?
3. ఆదినుండి అంతంవరకు ప్రకటన కాలక్రమానుసారమైనదా? 20వ అధ్యాయానికి కాలక్రమానుసారం ఎలా సంబంధం కలిగియుంటుంది?
4. 20:1–10 యొక్క ప్రాథమిక సందేశమేమి? ఇది పులకరింపజేయు వర్తమానమని ఏ విధానంలో తెలుపుతుంది?
5. సాతానును గూర్చి ముందుగా మనం ఏమి చదివామో రివ్యూ చేయి. అగాధము అగ్నిగంధకములతో మండే గుండమా (నరకమా)?
6. తాళపుచెవి, సంకెళ్లు అక్షరార్థమా? 20:1–10లో నీవు యింకా ఏ యితర సింబల్స్‌ను కనుగొంటావ్?

7. 20:2లోని ఘటసర్పమెవరు? 12:9[43] మీద కామెంట్స్ వద్దకు వెళ్ళ ఘటసర్పాన్ని వర్ణించడానికి ఉపయోగించిన పదాల ప్రాముఖ్యతను రివ్యూ చేయి.
8. "పది" అనే సంఖ్య యొక్క సింబాలిక్ ప్రాముఖ్యత ఏమి? "వెయ్యి" అనే సంఖ్య యొక్క సింబాలిక్ ప్రాముఖ్యత ఏమి?
9. మత్తయి 12:9 యొక్క సందర్భమేమి? కథ చెప్పడానికి సిద్ధంగా ఉండు. బలవంతుని బంధించుట అనే ప్రభువువారి ఉదాహరణకున్న ప్రాముఖ్యత ఏమి?
10. సాతానును బంధించడం ప్రభువైన యేసు జన్మతో ఆరంభమై ఆయన మరణము, సమాధి, పునరుత్థానాలతో శిఖరాగ్రాన్ని చేరుకుంది. ఈ పాయింటు మీద యివ్వబడిన రెఫరెన్సులును చెక్ చేసి అవి ఈ సంగతి ఉపదేశిస్తున్నా యేమో చూడు.
11. "బంధింపబడడ"మంటే "సంపూర్తిగా పనికి రాకుండ చేయడం" లేక "పని చేయలేనట్టు చేయడమా"?
12. జనములను మోసగించడానికి సంబంధించి నేడు అపవాది ఏ భావంతో "బంధింపబడ్డాడు"?
13. అపవాది నేడు యింకను చురుకుగా ఉన్నా, వాడు ఏ విధానాల్లో "బంధింపబడినవాడు"?
14. సంకెళ్లతో బంధింపబడిన జంతువు యొక్క ఉదాహరణ సహాయపడుతుందని నీవు తలంచుతావా? వ్యక్తిగతమైన బాధ్యత విషయమై ఈ ఉదాహరణ ఏమి చెప్పుతుంది?



సాతాను అగాధంలో పడద్రోయబడిన (20:3)